కును, ఉద్యోగమునకును, అభివృద్ధికిని ప్రభుత్వము హామీనిచ్చును. ప్రజాప్రభుత్వము పలుదేశములకు ప్రాకినది. సోషలిస్టు ప్రభుత్వముపై అన్యరాజ్యాంగ మెట్టిమార్పును తేజాలదు. వేర్లు గట్టిగపాతుకొనియుండుటయే కారణము. ఫాసిస్టునాయకుడైన ముస్సొలిని Democracy ని 'Putrefying Corpse' అన్నాడు. ప్రజాప్రభుత్వమున సమానత్వ మవసరము. 'సర్వకాల శాంతిని ఫాసిజము నమ్మదు. యుద్ధమే మానవశక్తిని పటుత్వమును వెల్లడించును'ని ముస్సొలిని దృఢవిశ్వాసము. Fascism is National while Communism is International. ప్రభుత్వమునే దైవముగనెంచి ఫాసిజము వ్యక్తిస్వాతంత్ర్యమును బలినిచ్చును. పురోగామి సోషలిజమునకును బద్ధశత్రువగు ధనికవాదమునకును వైరమున్నప్పుడు ఫాసిజము పారిశ్రామికవర్గమును రూపుమాపనెంచినది. ఫాసిస్టుతత్త్వ మభివృద్ధియై జర్మనీయందు నాజీతత్త్వముగ వెలసినది. ఫాసిజము రాజకీయవనమునను, నాజిజము ఆర్థికవనమునను మొలకెత్తినవి. నాజీలు నేషనల్ సోషలిస్టులట. జాతీయవాదులట. ఆంగ్లేయ రాజకీయములలోని పార్లమెంటులయందు హిట్లరునకు నమ్మకములేదు. నాజీలు ముఖ్యముగ సైనికశక్తిపై నాధారపడి ప్రజలను బెదరింతురు. సర్వము ప్రభుత్వ వశమందురు. కాని ఫాసిస్టు నాజీతత్త్వములకు అన్యదేశాక్రమణయందు పొత్తుకుదిరినది. ప్రభుత్వమునకు కీలకాంశమైన ప్రజాసేవ లేనందుననే ఫాసిస్టు నాజీతత్త్వములు మెఱుపులవలె మెఱసి మఱల నంధకారమున లీనమైపోయినవి. జపాను రాజ్యాంగము విచిత్రమైనది. సూర్యవంశజుడైన సామ్రాజ్యాధిపతియే వారిదైవము. జపానీయులకు మతాధికారియు రాజ్యాధికారియు నతడే. ఇక ఆంగ్లదేశములోని ఇంపీరియలిస్టు ప్రభుత్వమున సామ్రాజ్యవిస్తృతిని కాంక్షించి వారి వలస రాజ్యములద్వారా తన యార్థికస్థితిని బాగుచేసికొన యత్నించును. దీనినే సామ్రాజ్యవాదమందురు. దీనికి కాలము సమీపించినదని బహుజనాభిప్రాయము. ప్రజాశక్తులు పైకివచ్చుచున్నవి. వలసరాజ్యములు స్వాతంత్ర్య పథముననున్నవి. అమెరికా తన యార్థికస్థితిని కట్టుదిట్టములతో నుంచుకొనుటకు రాజ్యాంగము నుపయోగించుకొనును. అమెరికా స్వాతంత్ర్య సమరము ప్రభుత్వ రథమును వేఱుత్రోవను త్రిప్పినది. కేంద్ర ప్రభుత్వపుశక్తులు పరిమితముల నిరూపించిన రిపబ్లికనులు అధికారము స్వీకరించిరి. అమెరికాయందు రిపబ్లికనులకు డెమోక్రాటులకు నామకరణమునందే భేదము గన్పట్టును. ఆశయములలో మార్పులేదు.



భారతదేశము దాస్యశృంఖలములను త్రెంచుకొనుచు సంపూర్ణ స్వాతంత్ర్యము నసతికాలముననే పొందగల్గెడి ఈసమయమున నలువదికోట్ల భారతీయుల క్షేమమరసెడి ప్రజాప్రభుత్వము దూరదృష్టితో నిజమైన డెమొక్రాటు సిద్ధాంతములమీద రాజ్యాంగమును నిర్మింపవలెను. ప్రప్రథమ భారతజాతీయ ప్రజాపరిషత్తు డిసెంబరు 1946, 9-వ తేదీన సమావేశమైనది. లార్డ్ సచ్చిదానంద సిన్హాగారు సభాధ్యక్షపీఠమునుండి 'యుగయుగాలకుపకరించగల విధానమున ఆదర్శరాజ్యాంగమును ఏర్పాటుచేయవలెననియు, ఆయాదేశరాజ్యాంగములను పరిశీలించినచో భారతరాజ్యాంగము అమెరికా రాజ్యాంగమును అనుసరించి కొద్దిమార్పులతో నూతనరాజ్యాంగమును నిర్మించవలెన'ని యుద్ఘోషించిరి. నేటి మన రాజకీయరంగము కల్లోలితమగుట శోచనీయము.

ఇక రాజ్యాంగమునుగూర్చి విశాలముగ తెలిసికొందము. రాజ్యాంగము నాగరకతయొక్క ప్రతిబింబము. రాజ్యాంగవేత్తలకు అప్రతిమాన బుద్ధిచాతుర్య మావశ్యకము. వారికి దూరదృష్టి, నిష్పాక్షికముగ న్యాయాన్యాయములను విచారించగల్గెడి మనఃస్థైర్యము కావలెను. ప్రతివాడును దేశపు రాజ్యాంగ నిర్మాణమును తెలిసికొనవలెను. తన బాధ్యతను గుర్తెఱుగవలెను. విద్యకూడ రాజకీయములందు ప్రముఖపాత్రను నిర్వహించును. విదేశములతోడి సంబంధబాంధవ్యములు, రాకపోకలు, ఆర్థికవిధానము, విద్య, పరిశ్రమలు, ఆరోగ్యము మున్నగునవి ప్రభుత్వాంగములు. ఇచ్చిపుచ్చుకొననలయుననెడి సమరసభావమున్నప్పుడే రాజకీయ వాతావరణము ఆశావంతముగనుండును. రాజ్యాంగవేత్తలలు భిన్నాభిప్రాయములు గలిగియున్నను ఏకాభిప్రాయమును కుదుర్చుకొన్నప్పుడే ప్రజాసేవకులు కాగలరు.

రాజ్యాంగ తంత్రములు కొన్ని లక్ష్యసిద్ధులను సాధించుట కుపయుక్తములేకాని అవి స్వభావసిద్ధములుగ సిద్ధులుగాని లక్ష్యములుగాని కాజాలవు. వానినే లక్ష్యములుగ నుంచుకొన్నచో ఆశాపీడితులు గావలసినదే! అట్టివారు దేశక్షేమమునకు విఘ్నకారులు. రాజకీయములను సాధనములుగా నుపయోగించి ఐక్యతాసిద్ధి, ప్రజారంజకపాలన, దేశాభివృద్ధి, విజ్ఞాన వికాసాదులను పెంపొందించుకొనవచ్చును, కళలకూడ యభివృద్ధిజెంది జాతీయజీవితమున ప్రముఖపాత్రను గైకొనును. రాజకీయవేత్త విశాలహృదయుడుగానున్నచో నతని

తెలివితేటలన్నియు బూడిదఁబోసిన పన్నీరేయగును. రాజకీయాంశము లొక్కొక్కతఱి సాధనములుగాను మఱియొకప్పుడు సిద్ధులుగాను వర్తించును. రాజకీయరంగమున మత మునకు లేని ప్రాముఖ్యమునిచ్చుటచే భారతదేశచరిత్ర దుఃఖభాజకమై కలహములతోఁగూడి యున్నది. మతకలహములు దేశముయొక్క శాంతిభద్రతలకు గొడ్డలిపెట్టు. మతావేశ ముచే నకారణోద్రిక్తులై రాజకీయవేత్తలు రక్తస్రవంతులకు కారకులగుచున్నారు. మతము ఒక్కొక్క తెగకు లేక వర్గమునకు సంబంధించిన విషయము. మతవ్యాప్తికి రాజకీయ సాధనముల నుపయోగింపరాదు. కావున మతవిషయముల నేనాటికైనను రాజకీయములతో ముడిపెట్టరాదు. ఉత్తమ రాజకీయవిధానము, కళాభినివేశము, స్వాతంత్ర్య పిపాసాదులే నాగరకతను సూచించును.

ప్రభుత్వము ప్రజలయందు పారమార్థికాశయములనుగూడ పెంపొందించవలెను. దైవభీతిలేని రాజ్యాంగము వ్యర్థము. దేహమున కాహారమెట్లవసరమో రాజ్యాంగమునకు ప్రజల సహకారమట్టిది. కావున రాజకీయసాధనముతో దేశాభివృద్ధికి, జీవితాదర్శములకు నాగరకతావ్యాప్తికి, కళాపోషణకు నుపకరించెడి సిద్ధులను పొందవగును.

భావిభారత రాజ్యాంగము ప్రజానాయకులైనట్టి నెహ్రూవంటి రాజకీయపారంగతులచే నిర్మింపబడి అన్యదేశీయుల కాదర్శప్రాయమగుగాక! మనదేశము రాజకీయనిష్ణాత పారీణ ధురీణుల కాలవాలమగుగాక!

---

# పండిత మదనమోహన మాళవ్యా జీవితము.

యం. సూర్యనారాయణ, తృతీయకక్ష్య.

సుప్రభాతమున జననమొంది పరిమళవంతమై సౌరభమును విలసిల్లజేయు కుసుమ మొకింత కాలము ప్రకాశించి కాలవాహినియందు లీనమగుచున్నది. ఆశ నిరాశల భీషణ నాట్యమే మన నిత్యజీవితము. ఆశాజనకములై అరుణరాగ ప్రశాంతములైన ప్రభాత ములును, ప్రభాతసమయ వికశితములగు ప్రసూన సంచయమును నిత్యము గాంచుచున్నా రము. దాని నిరాశవల్లరిచే నావరింపబడి ఆందోళిత మనస్కులై ఒకదానినొకటి పోల్చ లేకున్నాము. ప్రకృతిఁ జక్కగా శీలకించినను సామ్యము గన్పడనేఱదు. అహా! సృష్టి వైచిత్ర్య మెంత నిగూఢము.



మానవ జీవనవాహినిలో పలువిధములగు తరంగములు పొంగి పొరలుచుండును. ఆదర్శజీవితము నారాధించుటకై జీవిత పరమార్థమును చక్కగాగ్రహించి విశ్వమందంతయు తమ జీవనజ్యోతులనే విజ్ఞానజ్యోతులుగా వెలగించిన భారత పవిత్ర పుత్ర బృందమున శ్రీమదనమోహన మాళవ్యా యున్నతస్థానము నలంకరించుచున్నాడు. ఆర్థిక, సాంఘిక తాత్త్విక రాజకీయములందు వన్నెకెక్కి తన మనోనైర్మల్యముచేత హైందవ సంప్రదాయ ముల పవిత్రంబొనర్చి తన జాతిని విశ్వజ్యోతిగామార్చిన ఈ ధన్యజీవినిగన్న భరతమాత ఎంత ధన్యయో కదా?

పవిత్ర వంశజులగు బ్రాహ్మణ వంశంబున 23–12–1862 న అలహాబాద్ నగరము నందు ఈపండిత పుంగవుడు జననమొందెను. తండ్రి వ్రజనాథమాళవ్యా. పితామహుడు ప్రేమధర మాళవ్యా. వంశపారంపర్యముగా లభించిన సారస్వత విజ్ఞానలక్ష్మిని వశపరచు కొని సంస్కృత హిందీభాషలయందు చతురుడై యీతడు 19-వ యేట అలహాబాద్ నగర మున మ్యూర్ సెంట్రల్ కళాశాలయందు పట్టభద్రుడాయెను. విద్యార్థిదశయందు నీతడు చూపిన ప్రతిభ సహాసశక్తి పట్టుదల అప్రతిమానము.

మానవసేవయే మాధవసేవయని భావించి నిరంతరము తన ప్రజాసౌఖ్యమే తనసౌఖ్య ముగానెంచు నిత్యాగజీవి ఉదరపోషణార్థమై తాను విద్యనభ్యసించిన పాఠశాలయందే 2 సంవత్సరములు ఉపాధ్యాయుడుగా గడిపి తన అప్రతిమానమగు శక్తిని చూపెట్టెను. దేశ నాయకుడై తన భారతజాతిని పవిత్రజాతిగాజేసిన ఈమహాత్ముడు తన జీవితలక్ష్యమును మరొకవైపు మార్చెను.

యువకుల రక్తధారలచేతను, అబలల అశ్రుధారలచేతను, వృద్ధుల ఆశీర్వచన సుధల తోను, బాలుర గీతములతోను నిర్మింపబడి వెలుగొందుచున్న ఆ త్రివర్ణపతాకమే అండగా గల్గినట్టి భారత జాతీయకాంగ్రెసునందు సభ్యుడై నిర్మాణ కార్యక్రమ నిష్ఠాతత్పరుడై ఆ సంస్థకు వన్నెనిడుటకై యుద్యమించెను. రాజునుగాని సంస్థనుగాని జాతినిగాని వృద్ధికైనను వినాశనమునకైనను తెచ్చు సాధన సంపత్తిలో ప్రాముఖ్యమునొందునది పత్రికయే. దేశసేవా ధురంధరుడగు నీతని తెలివితేటలఁ జక్కగాపరిశీలించి రాజారాంపల్ సింగ్ అను జాతీయ నాయకుడు తన దైనికపత్రిక యగు "హిందూస్తానీ" పత్రికకు సంపాదకునిగా నియ

మించెను. చిఱుప్రాయమునుండి నిగనిగలాడు నుత్తేజముతో మిళితమైన భావసంపత్తితోడ నీ యువకరత్నము పత్రికను ప్రజానురంజకముగా నిర్వర్తించెను. అయ్యదియేగాక నాతనిచే స్థాపింపబడిన "అభ్యుదయ" "లీడర్" అను పత్రికలయందలి భావగాంభీర్యములగు మదనమోహనుని సంపాదకీయములు జాతీయ కాంగ్రెస్ ప్రతిభకు మెఱుగు నిడుచున్నవి.

ఇంతటితో తృప్తినొందక న్యాయవాద వృత్తి నవలంబించుటకై యీ పండితుడు 1891-వ సంవత్సరమున అలహాబాద్ విశ్వవిద్యాలయమునందు తన LLB డిగ్రీనొందెను. తదుపరి తన సహజశక్తిచేత ప్రజాహృదయరంజకమగు తనసేవచేతను మెప్పువడసి ఆనగర మందలి పురపాలక సంఘమునకు ఉపాధ్యక్షుడై క్రమేణ ఆరాష్ట్రపు లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యుడుగా 1902 సంవత్సరమున ఎన్నుకొనబడెను.

ప్రజాక్షేమమునకై అహర్నిశములు ఆకలిదప్పులవీడి రాజకీయ రణరంగమునకే తన జీవితము నర్పించెను. దేశసేవా పరతంత్ర సంస్థయగు ఆ నూతన కాంగ్రెసునందు 1886 నుండి సాధారణ సభ్యుడై నాటినుండి తన భావములను సభారంగమందు గంభీరముగా వెలి బుచ్చుచుండెను. 1908-వ సం॥రమున మింటోమార్లే సంస్కరణములకు తన యసమ్మతులం దెల్పెను. అందరి మన్ననలకు పాత్రుడైన ఈ యువకరత్నము 1909 న లాహోరునందు జరిగిన అఖిలభారత కాంగ్రెస్ సభాధ్యక్షపదవి నలంకరించెను. వైస్రాయికౌన్సిల్ సభ్యుడై (1910) మాళవ్యాజీచేసిన దేశసేవ అపారము అమోఘము. శ్రీగోపాలకృష్ణ గోఖలేగారు వాంఛించి గావించిన నిర్బంధ విద్యావిధానమునకు తన దోహదమొసంగి వలసవిధానమునకు ప్రభుత్వమునకు వ్యతిరిక్తముగా పోరాడిరి.

అన్ని కుసుమరాజములను ప్రకృతిలో నొకటిగాదు. ప్రకృతియంతయు లీలామానుష విగ్రహుండగు పరమేశ్వరుని నాట్యసీమ. చిత్రమైచిత్ర్యములగు నీప్రకృతిచేష్టలలో సామ్యము నుచ్చుటకై నంగానరాదు. పుష్పములు సౌరభమునందును, వింతవింత రంగులీను ఛాయ లందును పోలికలందును విముఖములైనను అట్టివానిజతచేసిన నొక దివ్యమాల యగును. అవ్విధమునసే ఈ పండితపుంగవుడు లగ్నో, కలకత్తానగరములందు జరిగిన కాంగ్రెస్ సభలలో 1916వసంవత్సరమున శ్రీమతి ఆనీబెసంట్ గారితో సహచరించి అత్యున్నతస్థానము నొందిరి. 1918 నాటి మాంటెగ్యూచెలమ్సుఫర్డు ఆక్టులో కొన్నిటికి విశదీకరణమున్ను, సవరణలున్ను కోరిరి. ఇచ్చటనే లోకమాన్యతిలక్ మహాశయునకున్ను వీరికిన్ని వివాదము లేర్పడెను.



ఇట్టి మహత్తర తరుణమందే వీరు మరియొకసారి ఢిల్లీనగరమందు జరిగిన కాంగ్రెస్ సభకు అధ్యక్షుడుగా నాసీనుడయ్యెను.

ధర్మార్థకామమోక్ష సిద్ధికై పండిత మాళవ్యాజీచేసిన సేవ అపారము. ఈ మహా శయుడు హైందవజాతి నభివృద్ధికిదెచ్చుటకై 1904 నుండి విశ్వప్రయత్న మొనర్చుచు గౌరవ నీయ మున్షిమాధవలాల్ గారి అనురాగముతో కాశీ హిందూ విశ్వవిద్యాలయమును స్థాపించి ప్రజాప్రేమకు పాత్రుడై జోహారునొందెను. తన ప్రజలను విజ్ఞానముచేత విలసిల్లంజేయుటకై ఇంజనీయరింగు, శాస్త్రపరిశోధనలను బోధింపజేయుటయును భారతజాతియొక్క ప్రాచీన సాంప్ర దాయముల విజ్ఞానజ్యోతిని నిలబెట్టుటకై సంస్కృత వేదవేదాంగములను ఉపనిషత్తులను మను ధర్మములను బోధించునట్లుగావించి ద్వివిధములుగా విద్యాదానమొసగూర్చి అమరుడాయెను.

హైందవుడగుటచే తన సాంప్రదాయమునందలి ఉత్కృష్ట మహత్తరశక్తుల గ్రహించి వారి ఔన్నత్యమునకై పాటుపడెను. అయ్యదియేగాక అఖిలభారత హిందూమహాసభాధ్య క్ష పదవిని 3-మార్లు పొందెను. ఇట్టి మహత్తర దృష్టులచే సంచరించు ఈ సత్పురుషుడు అస్పృశ్యజాతులనుకూడా తనజాతిగనే భావించి ప్రేమించి లాలించెను. తన మతధర్మములను ఆవంతైనను వీడక తాను రౌండుటేబిల్ సమావేశమునకు ప్రతినిధియై వెడలినపుడు పవిత్ర గంగాజలమునుకూడా తీసుకొనివెళ్ళెను.

భారతజాతీయ ప్రతినిధిగా రౌండుటేబిల్ సమావేశమందు తన ప్రతిభావిశేషమును ప్రకటించి కీర్తికాంతను జేపట్టెను. మూడవసారిగా 1933 న మరల కాంగ్రెస్ మహాసభకు అధ్యక్షుడాయెను. తదుపరి రాజకీయ రణరంగమందు తాను ప్రధానపాత్రనుండి విరమించినను నిర్మలహృదయముచేత సాంఘికరంగమందు అత్యుత్తమమైన దేశసేవ గావించెను. తన సర్వస్వము దేశసేవకై త్యాగమొనరించి హిందూముస్లిం సామరస్యమునకై చాలకృషిసల్పెను.

కాలచక్రము తిరుగుకొలది వ్యవస్థలు మారుచుండును వాతావరణములు, వాని ననుసరించి ప్రకృతిసౌందర్యములు, వాటి విధానముననే పుష్పసంచయము వివిధ వ్యవస్థల నొందును. అవ్విధముననే మదనమోహనుని భావకుసుమము, అప్రతిమానమగు కాంగ్రెస్ సేవారూప ప్రభాతకాంతి సందర్భమున వికసించుచు పరిమళించినది. కాలాంతరమున నా ప్రభాతకాంతులు మారిపోయినవి. కుసుమము జారిపోయినది. మాఱిపోయిన కాంతులతో

జాఱిపోయిన వీణానిక్వణంబుబోలు నాతని దేశసేవయు తేనెలసోనల ననుకరించి రుచినొసంగు నాతని హిందూ విశ్వవిద్యాలయ శోభయు హైందవజాతికిఁ బునరుద్ధారకుండును దేశనాయకుడునగు శ్రీమదనమోహనమాళవ్యుని ఈపవిత్రజీవితకాలమే మనకు సుప్రభాతము.

"వెలుగునీడల కౌగిలియె ఈజగతి". అంధకారబంధురమగు ఈభారతావనికి జ్ఞానజ్యోతియగు ఈమహాశయుడు 12–11–1946 న తన ప్రియసుతులను అనుంగు పుత్రికలను ప్రేమపాత్రమగు యావద్భారత జాతినివీడి పరలోకగతుడాయెను. వీరి ఆత్మకు లీలామానుష విగ్రహుండగు పరమేశ్వరుడు శాంతినొసంగు గాక.

జై హింద్.

---

# అహింస. రాజులకా, ఋషులకా?

కె. సుబ్బరాయుడు, తృతీయకక్ష్య.

"మానవసేవయే మాధవసేవ" యను యార్యోక్తి సుప్రసిద్ధము. ప్రజాసేవయు పరమేశ్వరుని యారాధనయు నొకటని తాత్పర్యము. మానవుని యందు దైవాంశము కలదని కొందఱి మతము. తండ్రి యాత్మయే తనయుఁడని మఱికొందఱి మతము. మనము దేవుని బిడ్డలని మన మతప్రబోధము. ఇన్ని వాదములను సంగ్రహించిన మానవసేవ మాధవసేవ యను యార్యులవచనము సత్యము. సముచితము. మానవునిసేవ ప్రేమ. మాధవునిసేవ భక్తి. నుతిస్తుతియుతంబగు ప్రేమ, భక్తి. ప్రేమ భూతదయకు మఱుపేరు. భూతదయ అహింసకు ప్రాతిపదిక. కాన అహింస దైవభక్తికి ప్రథమ సోపానము. సకల ప్రాణికోటియందును, సదయహృదయుల సహజానురాగము 'అహింస' స్వరూపము, మఱియు దాని స్వభావమును.

మన పురాణములనుబట్టి ఋషి, దేహమును, మనసును వంచిన దిట్ట. కర్మజీవి. అతని యాదర్శము ముక్తి. పరము పరమావధి. భీకరారణ్యగర్భము, ప్రకృతిమాతయొడి, యాతని యునికి. పర్ణశాల యతని దివ్యమందిరము. ఆశ్రమము శాంతి నికేతనము. ఆహారము కాయగసరులు, కందమూలములు, ఆకులలములు. హృదయము నవనీతము. భక్తి దైనిక జీవితము.



రాజు రాజ్యపాలకుఁడు. రాజధానియందునికి. అంతఃపురవాసి. రాజసాహారి. భోగి. రాజ్యవిస్తరణ, న్యాయపరిపాలన, ప్రజాభ్యుదయము—ముఖ్యవిధులు. రాజ్యపాలన దినకృత్యము. ప్రజాపాలనపర్యవసానముగాగల రాజు పూజనీయుఁడు. పరిపాలన పరమకష్టము. కాన "చింతలకు పుట్టినిల్లు భూమీశు శిరము" అని యార్యులు పలుకుట. (nneasy lies the head that wears the crown)

కమలము పంకజము. కాని పంకమునజిక్కువడదు. ఋషులు ప్రపంచమున నుందురు. కాని ప్రాపంచక విషయములకు దూరులు. ముక్తికాములు ఋషులు. ముక్తికి, భక్తి సాధనము. అరమరలు లేని మనసు భక్తికి ముఖ్యము. దయార్ద్రహృదయము, నిష్కలుష మనసు ఋషులకు ముఖ్యము. వీనికి అహింస పట్టుకొమ్మ.

రాజ హృదయము విశాలమయిన బాగు. ప్రజాదరణ, అనురాగము, రాజునకు ముఖ్యము. ప్రజలను ప్రభువు తండ్రియని పూర్వీకుల రాజనీతి. వీనికి సదయహృదయము, భూతదయ మూలకారణము. ఈ సుగుణగణములు రాజశీలమునకు వన్నెయు, వాసియు. రాజ్యాంగ విషయములలో అహింసకు స్థానములేదు. అవక్రపరాక్రమములుగల రాజ నామధేయుఁడు దండధరుఁడైనగాని దుష్టులు భయపడరు. శత్రుసేనలు సమయమునకు పొంచియుందురు. రాజ్యవిస్తరణచేయని రాజు — రాజరాజుకాడు. ప్రస్తుత రాజ్యాంగవిషయముల యోచింతము. రాజకీయవేత్తలు స్వార్థపరులై ప్రజలను జాతీయత యనుపేరున మోసపుచ్చుచున్నారు. తనదేశము, తనజాతి, తన మతము—ఉన్నతమని, తమయాధిక్యతను స్థాపింపజూచుచున్నారు. శాంతి సమావేశములు జరుగుచునేయున్నవి కాని విశ్వమానవాభ్యుదయమునకు సమానత్వము గుర్తింపకున్న శాంతి స్థాపన గగనకుసుమము. అట్టి రాజకీయవేత్తల ప్రయత్నము బూడిదలోపోసిన పన్నీరగును. మఱియు నేటి ప్రజల కోరికలు మిన్నుముట్టుచున్నవి. భౌతిక సుఖమునకు మానవుడు యావచ్ఛక్తిని వినియోగించుచున్నాడు. ప్రాపంచిక విషయములకు ప్రాకులాడుట—వానికై వైషమ్యములు ప్రబలుట — విరోధములు — యుద్ధములు — ఇవి యిప్పటి మానవ చరిత్ర. ప్రపంచమందలి మానవులందఱు భోగలాలసత్వమునకు తిలోదకము లిచ్చి, విజ్ఞానచంద్రికల వెదజల్లుటకు ప్రయత్నించువఱకు ప్రపంచమున శాంతిస్థాపన యసంభవము. ఒక్కదేశము మాత్రము

'అహింస'ను రాజకీయములతోఁ గలిపి, పరమ పరమావధి యనుకొనుట — కొఱవితోఁ దల గోకికొనుటయగును. ఇతర దేశములు దానిపై కన్నుంచియుందురు. కాన నేటి రాజకీయములకు అహింసాస్త్రము నిరుపయోగము.

ముక్తికాంతను వరించు ఋషివరులకు భక్తి సాధనమనియు, అహింస దాని యంతర్భాగమనియు గ్రహించితిమి. అహింస ఋషుల కలంకారప్రాయమనిన చర్విత చరణము. వారికి హృదయములు నవనీతముగ నుండుట మన భాగ్యము. అనుభవజ్ఞులయిన ఋషివరులు తమ విజ్ఞాన చంద్రికల వెదజల్లినారు. వారి విజ్ఞానామృతభాండమే మన ప్రాచీన సంస్కృతి. దాని చదివిజూచిన భారతీయులు (పాశ్చాత్యులుగూడ) లోక కల్యాణముకొఱకు కృషిజేసిరి. అమరజీవులయిరి.

కాని రాజకీయములందహింసను మేళవించుట పొరపాటు. మన పూర్వులుకూడ నీ విషయమున పొరబడిరి. రాజకీయములు ఐహికములు. అహింస దైవభక్తికిచేరువ — కాన మతవిషయము. వీని ప్రకృతి పరస్పర విరుద్ధము. నేడు సైతము మన రాజ్యాంగ విషయములలో నహింస ప్రధానభూమికగానుండుట విచారణీయము.

కాన భూతదయ అహింసకు ప్రాతిపదిక. అహింస దైవభక్తికి ప్రథమసోపానము కాన మతవిషయము. ఋషులకది పట్టుకొమ్మ. రాజకార్యములు లేక రాజకీయములు ఐహికములు. రాజకీయముల మతముతో మేళవించుట పొరపాటని సింహావలోకనము.

---

# స్వప్న యాత్ర.

రచయిత : ఎస్. దొరసామిరెడ్డి, జూనియర్ బి. ఏ.,

"బలేపెళ్లి" యను చలనచిత్రమును చూచి నేను ఇంటికివచ్చుచుంటిని. కారు చీకట్లుక్రమ్మి భోరున వర్షింపసాగెను. ఇంటికి పోలేక సమీపముననున్న మిత్రుని గదిజేరి నిద్రించితిని. కలలో నేనెక్కడికో పోతిని.

అది యొక క్రిక్కిఱిసిన అడవిమార్గము. ఎండతో దగదగమండు వేసవి. కాళ్లు బొబ్బలెత్తెను. క్షుత్పిపాసలు హెచ్చెను. పంచప్రాణము లెగిరిపోవనుండెను. క్రూర



మృగముల భయంకర ధ్వనులుతప్ప మఱేవియు వినరావు. ఇఁక జగద్రక్షకుఁడే శరణ్యమని మార్గమున నడచుచుంటిని. నా దురదృష్టము! దిరిగిచూచితిని. భయంకరమైన సర్పరాజము! పంచప్రాణములలో నాలుగు మాయమైనవి. మిగిలిన ఒక్కటిమాత్రము తికమకలాడసాగినది. ఏమిచేయగలను? పలాయనసూత్రమును పఠింపసాగితిని. లాభమించుకేనియు కాన్పింపదు. భుజంగపుంగవుఁడు నన్ను విడుచునట్లులేదు. అట్లే కొంతదూరమరుగు సరికి నాయదృష్టదేవత నాకొక బిలమునుచూపినది. ప్రవేశించితిని.

ఆశ్చర్యము! ద్వారపాలకుఁడెవఁడు? సుగ్రీవుని సైనికాధికారియగు జాంబవంతుఁడు. అతని గాంచినంతనే రామాయణ మామూలాగ్రము నాకు స్ఫురింపసాగెను. నాపూర్వజన్మసుకృతమేమోకాని నాకు ప్రవేశమున కాజ్ఞయివ్వబడెను. ఏ మూలఁజూచినను కోతిమూకలే. ఏమూలజూచినను నిడుపాటి గడ్డములుగల ఋషీశులే. ఒక్కొక్క మహానుభావున కొక్కొక్క నమస్కృతి నొసంగుచు వెదకసాగితిని. ఎవరా వెదుకబడువ్యక్తి? శాశ్వత బ్రహ్మచారియు, చిరంజీవియు, శ్రీరామచంద్రమూర్తిని నమ్మింబంటును, పవనసూనుఁడును, లంకాదహకుఁడు నగు హనుమంతుఁడు. వెదకుచుపోయి పోయి ఒక దేదీప్యమానమగు కాంతిపుంజమునుగాంచితిని. ఆశ్చర్యము! దగ్గఱకేగుసరికి సకల వానరకోటిచే పరివేష్టితుఁడై, కనులుమూసికొని సర్వదా ధ్యాననిమగ్నుఁడై, వేదికనధివేష్టించి ప్రకాశించు నాయంజనీపుత్రుని దర్శనభాగ్య మబ్బెను. చేరువన నిలువంబడి రామతారకమును పఠించితిని. అతఁడు సంతసిల్లి ధ్యానమునుండి వెలువడివచ్చి నన్ను చిరపరిచితునివోలె కౌగలించి యాదరించె. వెంటనే కొందఱు రామభక్తులు నాకు మధురఫలములను, కందమూలములను తెచ్చియిచ్చి నాయాకలిదప్పులఁదీర్చిరి.

చిరంజీవి వాయుసూనుఁడు కలియుగ పరిస్థితులఁగూర్చి ప్రశ్నించెను. ధర్మము నశించినదనియు, అధర్మము ప్రబలి విశ్వమంతయు పాపభూయిష్టమైనదనియు, అంతఃకలహములు పెచ్చుపెఱిగి మానవత్వ మామూలాగ్రము నశించుచున్నదనియు, భారతమాత బానిసత్వమనెడి సంకెళ్లలో దగుల్కొని విముక్తికై కంట దడిపెట్టుచు, అహోరాత్రములు వాపోవుచున్నదనియు సవిస్తరంబుగ మనవిచేసి ధర్మస్థాపనను గుఱించియు, భారతమాత విముక్తినిగుఱించియు ఆనతీయవేడితి. "వత్సా! ఇఁక కొంతకాలము ఓర్చుకొనుము.

కలియుగమునకంతము దాపురించినది. పిరభోగవసంతరాయలుద్భవించి ఒకమూల పెరుగుచున్నాఁడు. సమయమాసన్నమైనతోడనే దుష్టశిక్షణయు, శిష్టరక్షణయు జరుగగలదు. విశ్వమాతయు స్వాతంత్ర్యభాగ్యము ననుభవింపగలదు. ధర్మము చతుష్పాదముల స్థాపింపబడును. పొమ్ము. సుఖముండుము.” అని అతఁడానతిచ్చె.

సంతోషమును పట్టలేక సాష్టాంగముగ నమస్కరించుటకై సాగిలపడితిని. పరుండిన మంచమునుండి క్రిందపరుండి నిద్రించుచున్న మిత్రుఁడగు రామమోహనునిపై దొల్లితిని. అతఁడు తత్తఱపడి మేల్కాంచి భయభ్రాంతుఁడయ్యె. నాకును మెలకువగల్గె. జరిగిన స్వప్న వృత్తాంతము నాకర్ణించి నామిత్రుఁడు సంతసించె.

---

# విషాదాంత నాటకములు.

A. V. Subramanyam, II U. C.

మన ఆంధ్రవాఙ్మయమునందు విషాదాంత నాటకములు గగనకుసుమములైనవి. ఆంధ్రభాషయందు నాటకములన్నియు మంగళాంతములుగానుండును. తెనుగునందు దుఃఖాంతరూపకములు లేకుండుటకు కారణము లనేకములుకలవు. మన ప్రాచీనగ్రంథములందిట్టివి లేవు కావున తెనుగునందుకూడ యిట్టివి వ్రాయకూడదనునది మొదటి కారణము. వాస్తవముగ పూర్వాచారపరాయణత్వము శ్లాఘాపాత్రమేగానీ, కొన్ని సమయములందు దానిని త్యజింపవలసివచ్చును.

నాటకములలో రెండువిధములు గలవు. (1) విషాదాంతనాటకములు (Tragedies) (2) మోదాంతనాటకములు (Comedies). మరణము విషాదమున కొకవిధమైనచిహ్నము. కాని మరణాంతములైన నాటకములన్నియు విషాదాంత నాటకములనుట యోగ్యముకాదు. ఎందులకనగా దుష్టులు, లోకకంటకులునగువారి మరణము సంతోషమునే చేకూర్చును. రావణుఁడు, దుర్యోధనాదుల వధతోకూడిన నాటకములు విషాదాంతములుకావు, కానేరవు. దుష్టులు మరణించిన దానివలన లోక కల్యాణమునకు గారణమగుటచేత సాధారణముగ మోదాంత నాటకములుగానే పరిగణింపబడుచున్నవి. అట్లుగాక సత్పురుషులకును, ప్రేక్ష-



కుల సానుభూతి నాకర్షింపగల సుగుణముల నిలయమైన నాయకుని కేదో కారణమువ మరణము సంభవించి నాటక మంతటితో నంతమొందినచో యది విషాదాంత నాటకముగ పరిగణింపబడును. ఇట్టినాటకములు వాఙ్మయమునందెచ్చటను గానరావు. మన తెనుగు కవులలో విషాదాంతనాటకములను వ్రాసినవారొక్కరునులేరు. ఇటీవల పాశ్చాత్య విద్యాసంపర్కము గల యొకరిద్దఱుమాత్రము వ్రాసిరి. అందులో ధర్మవరము కృష్ణమాచార్యులు మాత్రము తమ నాటకములను కొన్నిటిని విషాదాంత నాటకములుగా నొనర్చిరి. ఈ విషాదాంత నాటకములు, లక్షణమునకై మన పాశ్చాత్య విషాదాంత నాటక తత్వమును పరిశీలింపవలెను. ధర్మవరము కృష్ణమాచార్యులు చాలవరకు Shakespeare నే ననుసరించెను.

పాశ్చాత్యనాటకములలో మోదాంతనాటకములు విషాదాంతనాటకము ముఖ్యము. మోదాంత నాటకము (Comedes) మానవజీవితమునకు సంబంధించినదియు, విషాదాంత (Tragedies) నాటకము మహారాజుల జీవితములతో సంబంధించినదనియు దలంచిరి. కాని కొంతకాలమైన తర్వాత రాజులజీవితమువలెనే, సామాన్యుల జీవితముగూడా విషాదనాటక వస్తువునకు తగినదని నమ్మిరి. విషాదాంతనాటకములు ప్రదర్శించునెడల ప్రేక్షకులకు గలుగు భావములు గంభీరముగ, దుఃఖముగనుండుటచే ప్రేక్షకుల మనస్సులను రంజింపచేయును. కాని మోదాంత నాటకములట్లుగాక తేలికభావములను ప్రేక్షకులకు కనబడుటచేత వారిలో గాఢమైన చలనము గలిగింపజాలదు.

విషాదాంతనాటకములలో కరుణ, భయము, రెండును గలిగియుండును. మోదాంత నాటకములలో హాస్యమంగిగనుండును. విషాదాంతనాటకములలో నాయకుని మనస్సున రెండు విధములగు సంఘర్షణములు కల్పించును. మొదటిది బాహ్యసంఘర్షణ, రెండవది ఆంతర సంఘర్షణ ; Shakespeare మొదటి పద్ధతినిచ్చటచ్చట యుపయోగించినను, ఆంతరవైరుధ్యమునే హెచ్చుగా ప్రకటించెను. పోను పోను బాహ్యసంఘర్షణ తగ్గించి, ఆంతరమైనదానిని ప్రదర్శించుట ఆయన నాటకములలో కన్పించుచున్నది. Othello లో నాయకునికిని, Iago కును మధ్య బాహ్యసంఘర్షణమున్నను ఆనాటకము చాల ఉన్నత స్థానమును వహించినది. Othello మనస్సునందుగలిగిన భావములు యాంతరసంఘర్షణమే!

**విషాదనాయకుడు Tragic Hero :—** విషాదాంతనాటకములో నాయకునికెక్కువ ప్రాముఖ్యతగలదు. నాటకమంతయును నాతనిమీదనే నాధారపడియుండును. ఈనాటకములందు గాంభీర్యము. ఉదాత్తత చేకూర్చువాడు నాయకుడొక్కడే! అందులకే ఈ నాటకములన్నియు నాయకునిపేరుచేతనే వ్యవహరించుచుండును. ఉదాహరణముగ, ధర్మవరము కృష్ణమాచార్యులుగారు రచించిన "విషాద సారంగధర". మొన్న మొన్న నే మన కళాశాలయందు ప్రదర్శించిన శ్రీదర్భా వేంకటకృష్ణమూర్తిగారిచే రచింపబడిన "విషాద తిమ్మరుసు" మొదలగునవి. పేరువినగనే యవి విషాదగాధలని తెలియును ఈనాయకుడు తన మంచిగుణములచేత ప్రేక్షకులను ఆకర్షించువాడుగానుండవలెను. నాయకుని మరణము ప్రేక్షకులను, "పాపము" అను దయను కలుగచేయవలెను. అట్లుకానిచో యది విషాదాంతనాటకమే కాజాలదు. పైచెప్పిన రెండు నాటకములు ప్రేక్షకుల నాకర్షింపజేయును. విషాదాంతనాటకములోని నాయకుడు నాటకమునకంతకు మూలస్తంభమువంటివాడు.

విషాదాంత నాటకములలో సన్నివేశములకు ప్రాధాన్యము హెచ్చు. ప్రస్తుతము కొందఱు సాధారణముగ గృహజీవితముతోగూడిన విషాదాంత నాటకములను వ్రాయుచున్నారు. కాని యట్టి నాటకములందు గాంభీర్యము కనుపించదు.

సమాప్తము.

---

# విషాదలీల.

వి. వి. సుబ్బయ్యచౌదరి, I U. C.

"నాన్నా! తపాలాబంట్రోతు కాగితాలు పుచ్చుకొని మిమ్మల నడుగుతూ యిటే వస్తూన్నాడు" అంది కుమార్తె. అతన్ని చూడగానే ఎందుకో పాపం ముఖం వికసించింది: ఆమె లేతవయస్సుది. వయస్సుకు తగిన చందం. అలా ఆమె చకచకానడుస్తూ యింటిలోకి వెళ్లి పేపరుచూస్తున్న తండ్రితో చెప్పింది పై సంగతి. ఇంతలో బంట్రోతు యింటిగుమ్మం వద్ద నిలుచొని "రామస్వామిగారు వున్నారా?" అని ప్రశ్నించాడు. తోడనే రామస్వామి బయటికివచ్చి 'ఏమని' అడుగుతూ అతడిచ్చు కవరును తొందరగాతీసికొని లీలతోకూడ లోనికివెళ్లి కవరు చించాడు.



జాబును కొంతవరకు చదివి తర్వాత చదువలేక దాన్ని నేల బడేసి పొంగివస్తూండే దుఃఖాన్ని ఆపుకోలేక కన్నీరుగారుస్తూ నొసట చేతులుంచుకొని విచారింపనారంభించాడు.

దీనినంతా రెప్పలార్చకుండా చూస్తున్న లీల తండ్రి స్థితికి కారణం తెలియక తాను కూడ ఆమార్గాన్నే నడిచింది. ఇలా ఆ యిద్దరి దుఃఖానికి అంతులేదు. కాసేపటికి తండ్రి తలపైకెత్తి కుమార్తెవంక ఓతూరి తన దృష్టినిప్రసరించి మనస్సునిల్వక గద్గదస్వరంతో "అమ్మా! నీకింక దిక్కెవ్వరే! విధి నీకిట్లువ్రాసె?" అని దుఃఖహృదయాన్ని ఆపుకొంటూ ఆమెను చేరదీసి తనభుజాలపైనామె తలనుంచి ఒక్కపెట్టున 'బోరు' మని ఏడ్వనారంభించాడు. దీనినంతాచూచి దిగ్భ్రాంతిచెంది ఆబాల కట్టెవలె నిలబడిపోయి తండ్రి దుఃఖానికి కారణం అడిగింది. పాపం ఆమెకు చదువురాదుకాబోలు. సుమారు పంథ్రెండు వత్సరముల వయస్సు. ఎందుకో ఆరువర్షాలక్రితమే ఆమెను మనోహర్ రావు అను ఒక ఆస్తిపరునకిచ్చి పెండ్లిచేశారు తండ్రి. మనోహర్ అందగాడు. B.A., ప్యాసయ్యాడు. కాని తలిదండ్రులమాట బొత్తిగావినడు. ఏకపుత్రుడు కాన మాతాపితలు వాన్ని ముద్దారపెంచుచూవచ్చిరి. మనోహర్ తోడికొంటెగాండ్రతోచేరి సద్వ్యసనాల్లో ఆరితేరిన ప్రజ్ఞావంతుడుగా తయారయ్యె ఉన్న ధనమంతా పోగొట్టుకొన్నాడు. కొన్నిదినాలకు తలిదండ్రులుకూడ అస్తమించిరి. చేతిలో దమ్మిడీయైనాలేదు. యింతవరకు తనచుట్టూ ప్రియమిత్రుల మాదిరి తిరుగుచుండినవారు తన్ను చూడగానే అదేలకో దూరంగా తొలగిపోసాగిరి. యింత చదువుచదివికూడ కడకు తనకు నౌకరిపన్నైనా రాలేదని చింతించాడు. వేళకు తిండిలేదు. యిట్లు తుదకు ఆహారానికికూడ కష్టమై మామగారింట్లోనే వుంటూ వచ్చాడు. కేవలం నిరక్షరకుక్షులుకూడ తగు వుద్యోగాల్లో వుండుటచూచి తానుకూడ ప్రాకులాడాడు ఓ చిన్న వుద్యోగంకొరకు కాని విఫలమనోరథుడయ్యాడు. పగలంతా వీథులవెంబడి పిచ్చివానిమాదిరి తిరుగసాగెను. 'పేదవానికి పెన్నిధిదొరికినట్లు' అంతలో ప్రపంచ సంగ్రామము తటస్థించెను. ఏగోడమీదచూచినా యుద్ధపుబొమ్మలే! ఏబోర్డు వంకగాంచినా 'రిక్రూటు. రిక్రూటు'అను అక్షరాలే! ఎవరినోటవినినా యుద్ధమనుమాటయే! వేలకొలది యువకులు సంతోషంతో యుద్ధంలోచేరుటచూచాడు. చాలవరకు ఆలోచించాడు. తనకు అదిగాక వేరు దిక్కులేదని గ్రహించాడు. మామ మాటను మన్నింపక మందహాసంతో యుద్ధంలోచేరెను. మామ దీన్ని తెలుసుకొని యేమిచేయుటకుతోచక

లీలతోకూడ చెప్పక అట్లే ప్రొద్దుపుచ్చుచుండెను. అతడు యుద్ధంలో ఒక వున్నతపదవికి నాయకుడై నెలకు అయిదువందల రూపాయలు గడించుచూ తనకుపోను మిగిలిన డబ్బును మామకు పంపిస్తూవుండెను.

కుమార్తెతో అందరకు రామస్వామి యీలేఖను మరొకతూరి చదివి యంతటి సారాంశాన్ని చెప్పనారంభించెను. తనకొక భర్త కలడనికూడ తెలియని యీముద్దరాలికి మగుడు కలడన సంతోషం వుదయించెను. అంతలో ఘోరవార్తను తెలుప తండ్రికి నోటినుండి మాట రాజాలక కడకు లీలను దగ్గరకుతీసికొని "లీలా! మగడు మనోహరుని మ...ర...ణ...ము" కడపటిమాట చెవినిబడగనే ఆమె స్మృతితప్పి క్రిందబడిపోయె.!

# తమాషాలు.

వి. వి. సుబ్బయ్యచౌదరి, I యు. సి.

1. (తండ్రి కుమారుని లెక్కలపేపరుచూస్తూ)

వెదవా! లెక్కల్లో యిన్నితక్కువమార్కులు తెచ్చేవేమిరా?

కొమారుడు:— నేనేకాదు నాన్నా! నాకన్నా ఆరుమార్కులు తక్కువ తెచ్చినవారు అయిదుమంది వున్నారు మాతరగతిలో.

2. (హోటలు యజమాని పాలవానితో)

ఏమయ్యా! యీరోజు పాలల్లో యిన్ని నీళ్లుపోశావ్!

పాలవాడు:— లేదండి యీదినం మాగేదె రెండుతొట్లనిండుకు నీళ్లుతాగింది.

3. వైశ్యుడు—(కొమారునితో) ఓరే! నాయనా! వీధిలోకిపోవద్దురా! సాయిబులు కత్తులు తీసికొని కనబడిన హిందువులపై దూకుతున్నారట!

కొమారుడు:—అదేమి నాన్న! పద! మనమిరువురము వారిని ఎదురిద్దాం!

వైశ్యుడు:— తాలరా వెదవన్నా! పోదువుగాని! నాకామాత్రం ధైర్యముంటే వీళ్లందరిని యెపుడో యమునికి ఒప్పజెప్పియుండేవాణ్ణి.

4. గోపాల్:—ఏమోయ్ కృష్ణా! యీదినం లెక్కల పరీక్షకురాలేదు? ప్రిపేరుకాలేదేమో!

కృష్ణ:— అదికాదోయ్! రాత్రంతా వర్కుచేశాను పస్టుమార్కులు మనకే రావాలని కాని ప్రొద్దున్నే వేణు కోరగా వానికిచ్చివేసితి. 'పరోపకారం మిదంశరీరం'



# కొడుకోసము.

కె. భవానిశంకర్, I U. C.

సాయంత్రం అత్తయ్య ఆవుప్రక్కన చిన్నపీటచెక్కేసుకొని మోకాళ్లమధ్య పాలచెంబెట్టుకొని పాలుపిండబోతోంది. ఉష ఆవు పొదుగును గడ్డితోకుట్టిన దూడముట్టెతో కదుపుతోంది. ఆవు తనదూడే అనుకొని పొదుగును పాలతోనింపింది. అపుడు దానికళ్లు మాతృప్రేమతో ప్రకాశించాయి! చర్మం జలదరించింది!!

ఇంతలోనే రెవిన్యూ ఇనస్పెక్టర్ మోహన్‌రావు పాముకాటుచే పొలాలగట్ల చనిపోయాడని వార్తచేరింది. ఆమాట విన్నవెంటనే తల్లి పిడుగుపడినట్లు కాళ్లమధ్య చెంబు జారవిడిచి వెనక్కు విరుగబడిపోయింది. తన సంసారం మళ్లీ మామూలుస్థితిలోకి తీసుకరాబోతున్న కొడుకు పోయాడని తల్లి ఒకవైపున, తనకూ తనకొడుకు దత్తుకు ఆధారమైన నాథుడు పోయాడని ఉష వేరొకవైపున ఒక్కసారిగా గొల్లుమన్నారు. ఈ యేడ్పులకు ఆవు బెదిరింది. అత్తగారి కణతపై ఓతన్నుతన్నింది ఆ పశువు. ఆ తన్నుతోనే ఆమె మోహన్‌రావుని చేరింది.

* * * * *

మోహన్‌చేసిన అప్పులకే ఆస్తి సరిపోయింది. ఇల్లొకటిమాత్రం మిగిలింది. అదే పదివేలుగా చూచుకొంటూ ఆయింటిమీదవచ్చే అద్దెతో ఉష తన జీవితనావను నడుపుతోంది...

సుబ్బారాయుడుగారు రిటైర్డు తహసీల్దారు. ఉష యింట్లో ఒకరూములో అద్దెకున్నాడు. పాపం పిల్లలకోసం మూడోపెళ్లిచేసుకుంటే ఆమెకూడ చనిపోయినది. సుబ్బారాయుడుగారు ఉషను తనతోవుండి సంసారం సరిదిద్దమని రెండుమూడుసార్లు కోరేడు. తలవాచేటట్లు చీవాట్లుతిన్నాడు. ఉష తన యింటిని ఖాళీచేయమంది. కడకు రిజిస్ట్రీ నోటీసుకూడ యిచ్చింది కాని ఖాళీచెయ్యడానికి ఆరునెలలు టైము కోరాడు.

దత్తుకు జ్వరం చాల తీవ్రంగావుంది డాక్టర్ టైఫాయిడ్ అన్నాడు. మందు కొనడానికి చేతిలో చిల్లిగవ్వయినాలేదు. ఉష తన యిరుగుపొరుగువారల అడిగింది. కానీ

ఎక్కడ పుట్టలేదు సుబ్బారాయుడిగార్ని అడగడాన్కి మనస్సు వెనుకంజవేసింది. ఉష రోగి మంచందగ్గర కూర్చొంది. దత్తు మూల్గుతున్నాడు. అతని గుండెలు నెమ్మతిగా చేత్తోరాస్తోంది. కుర్రాడికి ఆయాసం ఎక్కువౌతోంది. "ఉష నీసుఖమే నాసుఖం నీకోసం నాదేహమేకాదు ప్రాణమైనా అర్పిస్తా" అని సుబ్బారాయుడిగారి దగ్గరకివెళ్లింది డబ్బుకోసరం.

దత్తుకి జ్వరంతగ్గింది. వానికోసం సుబ్బారాయుడు చాల డబ్బు ఖర్చుపెట్టేరు. దత్తు పూర్ణారోగ్యవంతుడయ్యాడు.

రోజులు గడిచాయి. వారాలు నిండాయి, సంవత్సరాలు సాగిపోయాయి. దత్తు అమలాపురంలో S.S.L.C. ప్యాసయ్యేడు. సుబ్బారాయుడిగారి ఖర్చుమీద యింటర్ చదవ డానికి మెద్రాసు వెళ్లేడు.

ఓనాడు సావిట్లో సుబ్బారాయుడుగారు, ఉషతోకూడ సోఫాలో కూర్చుండి యున్నారు. ఎదురుగా పిచ్చికెలు గంతులువేస్తున్నాయ్. తల్లిపిచ్చుక పిల్లపిచ్చుకలకు గింజలేరుకొచ్చి పెడ్తోంది. తల్లిపిచ్చుక మరికొన్ని గింజలకోసం ప్రక్కకెళ్లింది. యింతలో ఓ బొంతపిచ్చుకపిల్లవచ్చి తక్కిన పిచ్చుకలను పారదోలి ఆగింజల్ని తింటోంది. తల్లిపిచ్చుక ఏంచెయ్యలేక గుడ్లనీరు కారుస్తోంది.

యిదంతా ఉష, సుబ్బారాయుడుగారు చూస్తూనేవున్నారు. ఒక్కసారిగా ఉష "చాలమారములో వున్నాడబ్బాయ్. యిప్పుడేంచేస్తుంటాడో" అంది. సుబ్బారాయుడు వెంటనే అందుకొన్నాడు "అందరిపిల్లలు ఏంచేస్తుంటారో అదే[illegible]టాడు" అన్నాడు విసుగుతో.

సుబ్బారాయుడిగారికి పరలోకచింత ఎక్కువైంది. పరలోకసౌఖ్యంకోసం యిహ లోకంలో రంగారావుని పెంచుకున్నాడు. రంగారావుకూడ దత్తు కాలేజీలోనే B.A., చదు వుతున్నాడు. రంగారావుకూ, రంగారావుతండ్రికే దత్తంటే పడదు. దత్తును నలుగురిలో అవమానపరచడం మొదలెట్టాడు. తమసొమ్ము అన్యాయంగాతింటున్నాడని ఎత్తిపొడిచేరు. అపుడపుడు ఉషనుకూడతిట్టేవారు. దత్తిది భరించలేకపోయాడు. సుబ్బారాయుడిగారి తనకిక డబ్బు పంపవద్దని తల్లి ఉషకు తన్నిక మరచిపొమ్మని వుత్తరం రాశాడు.



ఉష, సుబ్బారాయుడుగారు దత్తుకోసం దేశదేశాలువెతికారు. వృధా కాళ్లతిప్పటే! ఫలంలేదు !

సాయంత్రం ఉష వేపచెట్టుక్రింద నిలుచుంది. చెట్టుమీద కాకిపిల్ల తల్లి కనబడ లేదని తహతహలాడ్తోంది. ముగకాకి ఏమిటో ఓదార్చి ఆడకాకినిగూట్లోకి తీసుకవెళ్లింది. ఎదురుగా పాలవాడు ఆవు పొదుగును గడ్డితోకుట్టిన దూడముట్టెతో కదుపుతున్నాడు. ఆవు తన దూడే అనుకొని మోసపోయి పొదుగును పాలతో నింపింది. ఇంతలో సుబ్బా రాయుడుగారువచ్చి ఉష ప్రక్క నిలబడ్డాడు. ఉష సుబ్బారాయుడిగార్తో "మోసపోయిన ఆవనువే నాకంటేనయం" అంది. "లోకంతీరే అంత" అన్నాడు సుబ్బారాయుడుగారు. "అంతేకాదు ఒక్కొడుకు సుఖంకోసం అవస్థపడితే యింకొక్కనికి తల్లికాబోతున్నా" అంది కళ్లనీరు గారుస్తూ.

# ನಲಿಯುವ.

K. Rachappa, IV U. C.

ಹೃದಯ ಮಂದಿರದಲ್ಲಿ
ಮುದದಿ ಮಮತೆಯ ಬೀರಿ
ಮನದ ಕೊರತೆಯ ನೀಗಿ
ಪ್ರೇಮ ಬೀರುವ
ಕೂಡಿ ನಲಿಯುವ

ಮನವ ಬಿಲ್ಲನು ಗೆಯ್ದು
ಪ್ರೇಮ ಬಾಣವ ಹೂಡಿ
ಕಾಮ ರತಿಯನು ಗೆಲ್ದು
ಪ್ರೇಮ ಬೀರುವ
ಕೂಡಿ ನಲಿಯುವ

ಜೊನ್ನ ತೊಟ್ಟಿಲ ಗೆಯ್ದು
ವಿಶ್ವ ಶಿಶುವನು ಮಡಗಿ.
ಪ್ರೀತಿ ಗೀತೆಯ ಪಾಡಿ
ಪ್ರೇಮ ಬೀರುವ
ಕೂಡಿ ನಲಿಯುವ

ಸರಳ ನೌಕೆಯ ನೇರಿ
ಜಗದ ಕಡಲಲಿ ಸಾಗಿ
ಸೊಗದ ಸೊದೆಯ ನುಂಡು
ಪ್ರೇಮ ಬೀರುವ
ಕೂಡಿ ನಲಿಯುವ.

# ಬೆಳಕು.

T. M. Sivanandaswamy, II U. C.

ಸ್ಥಳದ ಮೇಲಾಟದಲಿ
ಮನ ನೊಂದು ಬೆಂಡಾಗೆ,
ಬಾಲಕನೆ, ಬಾ, ಇಲ್ಲಿ
ಸ್ಥಳ ಇಹುದು!

ಸುಖವಾದ ಪಾಠವಿದೆ
ಮನದಣಿವು ದೂರಾಗೆ,
ತಣಿಯುಲು ನಿನ್ನ ಬಯಕೆ
ಸರಸತಿಯ ಸನ್ನಿಧಿ ಇದೆ,
ಮನದ ತಾಪವ ಕಳೆಯೆ
ಕಾವ್ಯಗಳಾ ಹೊಳೆ ಇದೆ;
ಪಾಠಕನೆ, ಬಾ, ಇಲ್ಲಿ:
ತೃಪ್ತನಾಗುವೆ ಇಲ್ಲಿ
ಶಕ್ತನಾಗುವೆ ಇಲ್ಲಿ
ಪೂರ್ಣನಾಗುವೆ ಇಲ್ಲಿ
ಈಶಾಲೆಯಲ್ಲಿ.

ನಿನ್ನಾಸೆ ಮಾಸುತಿರೆ,
ನಿರಾಶೆಯು ಹೆಚ್ಚುತಿರೆ,
ಬಯಕೆಗಳು ಅಳಿಯುತಿರೆ,
ಮುಂಬೆಳಕು ತೋರದಿರೆ,
ಓದುಗನೆ, ಬಾ, ಇಲ್ಲಿ
ಇದ್ದು ನೋಡು.

ಪಾಠಗಳ, ಆಟಗಳ,
ಓಟಗಳ, ನೋಟಗಳ,
ಹಿಗ್ಗುಗಳ ಸುಗ್ಗಿಗಳ;
ಹಸಿವಳಿಯೆ, ಒಡಲುಬ್ಬೆ
ಮನಹಿಗ್ಗಿ ಸಂತಸದಿ
ಎಲ್ಲ ದೊರೆ ತವನಂತೆ
ಇದ್ದು ಬಿಡು ಇಲ್ಲಿ.



# ನಮ್ಮ ಕಳಾಶಾಲೆ.

M. Kotrappa, II Class.

( ಧಾಟಿ: "ಒಂದಿರುಳು ಕನಸಿನಲಿ" ಎಂಬಂತೆ )

ಹಿಂದೊಂದು ಕಾಲದಲಿ
ಮುಂಗದನ ಸಮಯದಲಿ
ಕಂಗಾಲ ಹರಿದು–ಇತ್ತು
ಕುಲಪತಿಯ ನೆರವಿನಲಿ
ಕಾಲೇಜು ಮೆರೆದಿರಲು
ಬಲುಕಾಲ ಬದುಕಿ–ಇತ್ತು ॥ಪ॥

ಪೌರಜನ ಸಹಕಾರ
ತರುಣಜನ ಜಯಕಾರ
ಹರಿದಂದು ಬೆಳಗುತಿತ್ತು
ಸರಸತಿಯ ಮಮಕಾರ
ವರಲಕುಮಿ ಧನಗಾರ
ಪರಿದಂದು ತೊಳಗುತಿತ್ತು. ॥೧॥

ಹಿಂದೊಮ್ಮೆಯಾಂಧ್ರದಲಿ
ಇಂದು ಮದರಾಸಿನಲಿ
ಸಂದು ಮುದುಡಿ ಕೊಂಡಿಹುದು
ಕಳೆದುಕೊಂಡಿಹುದಳಲಿ
ನಲಿ, "ವಿಶ್ವವಿದ್ಯಾಲಯ*
ವ" ದಕೆ ಕಂಪಿಸು ತಲಿಹುದು. ॥೨॥

ಜರಿಯು ತಿಡ ದೇಹವನು
ಕರುಣಾಳು ಕುಲಪತಿಯು
ಬರಸೆಳೆದ ನಪ್ಪಿದಾಗ
ನಸುನಗುತ ಮುಂಬರಿದು
ವಸುಧೆಯೊಳುತಲೆಯೆತ್ತಿ
ಕಸುವಿಂದ ನುಗ್ಗಿತಾಗ ॥೩॥

ಕವಿರವಿಯ ನನು ಬರಿಸಿ
ಕವಿವಾಣಿ ಯಿಂದೊಗಿಸಿ
"ಜನಗಣ"ವ ಸೆಳೆದುದಾರು?
ಥಿಯಾಸಫಿ ಜನದರಸಿ
ಆಯುದಾಯುಗಳಪರಸಿ
ಇದಕೆ ಕಳೆಯಿತ್ತುದಾರು? ॥೪॥

* ರಾಷ್ಟ್ರೀಯ ವಿಶ್ವವಿದ್ಯಾಲಯ (National University)

# கவிஞன் கனவு

மே. நா. மெய்யப்பன்—முதல் வகுப்பு.

எனக்கு வயது பதினெட்டு இருக்கும். நான் மிகவும் அழகானவன் என்று எனது நண்பர்கள் சொல்லுவார்கள். ஆனால் எனக்குமட்டும் என்னவோ என் ஜானகிதான் என்னைவிட அழகு என்று தோன்றும்.

ஒரு நாள் மாலை வேளையிலே—மதி கண்டு மல்லிகை மலரும் வேளையிலே—யாராலும் தொட முடியாத இளங் கன்னியர் சேலையைத் தொட்டு மேலே தூக்கிச் செல்லும் தென்றற் காற்றின் இன்பம் நுகர்ந்தபடி மெல்ல நகர்ந்து ஆற்றங்கரை யோரத்தினிலே சென்று தனியான தோர் மேடை மிசையே ஏதேதோ எண்ணியபடி உட்கார்ந்து விளர்ந்த வானத்தின் நீலநிறத்திடை தன்னந் தனியே தோன்றும் சந்திரனையும்—சலசலவென ஓடும் பளபளா நீரின் மிசைத்துள்ளிக் குதிக்கும் நிறக்கெண்டை மீனையும் கண்டு களித்திருந்தேன். மலரின் மெல்லிய நாற்றத்திடையே புல்லிய இனிய குரல் ஒன்று கேட்டது. அது கோலக் குயிலின் குரல் என்று நினைந்து நின்று உருகியிருந்தேன். அப்பொழுது என் கண்களை யாரோ மூடினார்கள். எனக்கோ அது ஆணோ பெண்ணோ என்று தெரியவில்லை. சற்று மயங்கிப் பின் ஏதோ நினைத்தபடி சட்டென்று மூடி யிருந்த கையை மெல்லத் தடவினேன். வளையல் தென்பட்டது. எனவே அது ஒரு பெண் என்று அரை குறை நெஞ்சுடன் நிச்சயித்தேன். ஆனால் அது என் ஜானகியா அல்லது வேறு யாருமா என்று ஐயம் சிறிது உண்டாயிற்று. எனவே மேலும் தடவினேன். மூக்குக் கண்ணாடி தென்பட்டது. உடனே ஜானகி என்று கூவிக் கொண்டே அவள் மெல்லிய கன்னத் தருகே என் கைகளைக் கொண்டு போனேன். பின்னர் இருவரும் சுதந்திரமாகத் திரியும் சின்னஞ் சிறு பறவைகளைப் பார்த்தபடியே ஆற்றினிலே மிதந்த படகினிலே ஏறி உட்கார்ந்தோம். அப் பொழுது எனக்கிருந்த மட்டற்ற மகிழ்ச்சியையும் கட்டற்ற களிப்பையும் சொல்ல இந்த நாவும் போதாது. எழுத இந்தக் கையும் போதாது. இதற்கு இடையில் உங்கட்கு ஒன்று சொல்ல மறந்து விட்டேன். நான் ஒரு இளந்தமிழ்க்காளை, என் ஜானகி ஒரு சேர நாட்டு நறும் பழம். பின்னர் இருவரும் படகைத் தள்ளியபடியே சுந்தரத் தெலுங்கினிலே இனிய பாட்டு இசைத்து மெல்ல நகர்ந்து சென்றோம். இதையெல்லாம் கேட்கும் பொழுது உங்கட்கு ஏதேதோ காதலாம் கத்தரிக் காயாம் என்றெல்லாம் தோன்றும். நீங்கள் மட்டும் காதலைக் கத்தரிக்காய் என்று நினைத்து விடாதீர்கள். உலக மகா கவி காளிதாஸனும் கம்பனும் காதலையே கடவுளாகக் கூட எண்ணி யிருப்பார்கள், ஏன்? அந்த உலகம் போற்றும் உத்தமன் காந்தி கேட்கின்றானே "ராம ராஜ்யம்" அதை ஆண்ட ராமன் என்ன செய்தான் தெரியுமா? சீதை மாடிமேல் நின்று ஆண் அன்னமும் பெண் அன்னமும் குளக்கரையிலே இன்பமாகக் காதல் நாடகமாடுவதைக் கண் கொட்டாது கவனமாகப் பார்த்து நின்றாள். அப்பொழுது கரு நீல நிற ராமன் மெல்லக் கோமுனி யின் பின் சென்றதைப் பார்த்தாள். அவ்வளவுதான் அவளுடைய மனம் அன்னக் குளத்தைவிட்டு வண்ணக் குளத்திற்குச் சென்று விட்டது. இராமனும் மேலே நோக்கினான் சீதையும் கீழே நோக்கினாள். இருவர் கண்களும் ஒன்றுடன் ஒன்று ஏதோ வெகு நாளாகப் பழகியதுபோல் பார்த்துப் பேசிக் கொண்டனவாம் என்று கம்பர் சொல்லுகிறார்—நான் சொல்லவில்லை.

இதே இடத்தில் மற்றொன்றையும் நினைவூட்டுகின்றேன். துஷ்யந்தனும் சகுந்தலையும் முதன் முதலிலே வனத்திடைச் சந்தித்த பொழுது அவர்கள் அகமும் முகமும் ஒன்றுபட்டதனா லன்றோ அவர்கள் முதலிற் களவு மணம் புரிந்துகொண்டு பின் மணம் புரிந்து கொண்டார்கள்.



எனவே தான் நமது தமிழ் ஆன்றோர்கள் காதலைத் தமிழனுக்குரிய தனி பண்பாகக் கொண்டார்கள். தமிழ் ஆன்றோர்கள் தங்கள் கவிதையிலும் முதலில் களவு மணம் என்ற பகுதி யையும் உண்டாக்கி யிருக்கிறார்கள். முற் காலத்தில் தமிழ்த் தொண்டைமான் முதல் தோட்டி வரை காதல் மணம் புரிந்து கொண்டு இல்லற வாழ்க்கையை இனிதே நடத்தினார்கள் என்பது அக நானூறு, சிலப்பதிகாரம், மணிமேகலை, கம்ப ராமாயணம் முதலிய பண்பட்ட செந்தமிழ் நூல்களால் அறியக் கிடக்கின்றன. அது நாளாக ஆக நாகரிக நச்சுமரம் பழுத்து நல்ல சிறந்த சில பல பண்புகளைக் கெடுத்துவிட்டது. இப்பொழுது நம் செந்தமிழ் நாட்டினிலே காதல் மணம் காணுதல் என்றால் "கூன் குருடு செவிடு இன்றி மானுடராய்ப் பிறத்தல் அரிது" என்று பகர்ந் தாளே பாட்டி அந்த நிலைக்கு வந்து விடுகின்றது. தலைவனும் தலைவியும் கூடி இல்லற வாழ்க் கையை இனிதே நடத்த வேண்டுமானால் அவர்களுக்குக் காதல் மணம் கண் போன்றது. ஆத லாற்றான் அரும் பெரும் கவிஞன் பொய்யில் புலவன் வள்ளுவன் காமத்துப்பால் என்று ஒரு பகுதி யைத் தன் குறளிலே வகுத்தான்.

இதே கொள்கையையே பிற் காலத்துத் தமிட் கவிஞர்களும் கையாண்டிருக்கின்றனர் என்பது அவர்களது காவியங்களின் மூலம் அறியற்பாற்று. நம் காலக் கவி பாரதிக்கும் இக் கொள்கை உண்டு என்பது கீழ்க்கண்ட அவரது பாடல் மூலம் அறியலாம்.

"சிந்துநதி மிசையின் மேலே
சேர நாட்டிளம் பெண்களுடனே
சுந்தரத் தெலுங்கினிற் பாட்டிசைத்துத்
தோணிகள் ஓட்டிவிளையாடி வருவோம்."

என்று கவிஞன் பாரதி கனவு கண்டு பாட்டாக எழுதிச் சென்றான். அதை நாங்கள் நிரூபித்த ந்த நிலையிலே எங்களைக் கண்டு இருந்தால் என்ன களிப்பு அடைந்திருப்பான் தெரியுமா !?

---

# அனுமானும் அசோகவனமும்

அரங்கசாமி—இரண்டாம் வகுப்பு.

"அஞ்சிலே யொன்று பெற்றான் அஞ்சிலே யொன்றைத்தாவி
அஞ்சிலே யொன்றாறாக ஆரியர்க்காக ஏகி
அஞ்சிலே யொன்று பெற்ற அணங்கைக்கண் டயலாரூரில்
அஞ்சிலே யொன்று வைத்தான் அவனம் மையளித்துக்காப்பான்.

அனுமான் அஞ்சனை வயிற்றில் பிறந்த காற்றின் மைந்தன். பலகலையும் பகலவனிடம் கற் றுணர்ந்த பேரறிஞன். அரிய காரியத்தையும் எளிதிற் செய்யும் ஆற்றல் அமைந்தவன். அஞ்சா நெஞ்சம், எஞ்ஞா வன்மையும் படைத்தவன். இளம் பருவத்திலேயே கதிரவனைப் பற்றச் சென்று இந்திரனது குலிசத்தால் இடிபட்டு வீழ்ந்தபோது தகப்பன் வருந்த அங்கு கூடிய நான்முகன் முதலிய இமையவர்கள் இறவா வரமும் அளவிலா ஆற்றலும் அரக்கர் குலத்தினை யழித்து அருள் பெரும் வரமும் அளித்தனர். இவ்வாறு வரத்தாலும், உரத்தாலும் சிறந்த அனுமான் சொல்லின் செல்வனாக விளங்கினான்.

சுக்கிரீவனுக்கு உற்ற துணையாய் அமைந்த இவன் வாலியை வெல்ல உறு துணையை நாடி யிருந்தபோது சீதையை இழந்து தேடிக்கொண்டு இராம இலக்குமணர்கள் வருகின்றனர். அவர் களுடைய முகத்தையும், அகத்தையும் அங்க அமைப்பையும் ஆராய்ந்து தக்க துணையென மதித்து

அவர்களைத் தன் வாக்கு வன்மையால் நண்பர்கள் ஆக்கிக் கொள்கின்றான். பின்னர் வாலியைக் கொன்று சுக்ரீவனுக்கு அரசளிக்க, சீதையைத் தேடும் முயற்சியில் தென் திசை நோக்கிச் செல்கின்றான். எங்கும் தேடிக் காணாது சடாயு தமையன் சம்பாதி சொல்ல, சீதை இராவணனால் சிறையுற்றதை யறிந்து இலங்கைக்குச் செல்கின்றான். இலங்கையில் எங்கும் தேடிக் காணாது கலங்கிக் கடைசியாக அசோகவனத்தை யடைகின்றான்.

இச் சோலையில் சென்று தேடிக் காண்பேனாயின் என் சிறுமை தீரும். கண்டிலேன் என்னில் பின்னர் யான் செய்தற்குரியது ஒன்றும் இல்லை. அம் மலையின்மீது இவ்விலங் கையைமோதி, அழித்து என் உயிரையும் விடுவேன். என்று மனம் துணிந்து இராகவன் தூதன் அச் சோலையில் புகுந்தான். அங்கு புலியின் கூட்டத்தில் அகப்பட்ட பெண் மான்போல அரக்கியர் குழாத்திடை இருந்து, நடுங்கி வீழ்தலும் எழுதலும், விம்முற்று ஏங்குதலும், இராமனை எண்ணித் தொழுதலும், துன்பமுற்று பெருமூச் செறிதலும், அழுதலும் என்னும் இவைகளைச் செய்தலன்றி வேறு ஒன்றும் அறியாளாய் "சென்ற இலக்குவன் ஸ்ரீராமனைக் கண்டிலனோ! கடலுக்கிடையே இலங்கை இருப்பதை அறியார்களோ? இக் கொடியவன் என்னை எடுத்து வந்தது தான் அவர்களுக்குத் தெரியாதோ? இத்துணைக் காலம் சென்றமையால் இராவணன் கொன்று தின்றிருப்பான் என்று திரும்பினரோ? இன்னும் எவரேனும் போர் புரிதற்கு வந்தனரோ? தாயரும் தம்பியரும் வந்து அயோத்திக்கு அழைத்துச் சென்றனரோ?" என பலவாறு எண்ணி ஏங்கும் சீதை தாயினும் அன்புமிக்க திரிசடையை நோக்கி, "அன்னாய் யான் கூறுவதைக் கேள். நன்மை வரப்போகின்றதோ அன்றி தீமைதான் விளையுமோ அறியேன். என் இடக் கண்ணும் இடது புருவமும் துடிக்கின்றன. என் கணவன் அரசு துறந்து கான் புகுந்த காலத்தும், நஞ்சம் அனைய வஞ்சம் புரிந்த நாளையினும் வலம் துடித்தது. இப்போது இடம் துடிப்பதால், என்பால் மனமிரங்க அஞ்சாதே என்று உரைக்க வருவார் எவர் ஆராய்ந்து சொல்வாய்" எனக் கேட்டு மனம் மகிழ்ந்த திரிசடை, "இங்குண்டான சோபனம் நன்று, நன்று. நீ உன் கணவனை அடைதல் உண்மை. பொன்னிறமுடைய வண்டு ஒன்று உன் காதருகே மெல்ல வந்து ஊதிச் செல்கின்றது அதனால் உன் கணவரிடமிருந்து தூதுவர் எவரேனும் வருவர் என்பது திண்ணம்" என்று கூறி, தான் கண்ட கனவை எடுத்துரைத்து, இனி இராவணன் அழிவது திண்ணம், என்று தேற்றினாள். அவ்வாறு தேற்றும் போது, மரக்கிளையில் இருந்த அனுமான் சீதையைக் கண்டான்.

"மேகத்தை கிழித்தெழும் மின்னலைப் போல கரிய அரக்கியர் கூட்டத்தில் விளங்கும் இப் பெண் சீதையாகத்தான் இருத்தல் வேண்டும். இன்னும் அறம் அழிந்திலது யானும் இறவேன். தேடினேன். கண்டு கொண்டேன். இவள் தேவிதான். இதில் ஐயுறவில்லை" என்று ஆடினான் பாடினான். அங்கும் இங்கும் பாய்ந்து ஓடினான் உவகையாகிய தேனை உண்டு களித்து உலாவினான். "எம்பிரானுக்குரிய என் அடிமை பிழைத்திலது. குற்றமில்லாத இவ்வுருவத்தில் காணப்படும் இலக்கணங்கள், வள்ளல் இராமன் உரைத்த உரையோடு சிறிதும் மாறுபடவில்லை. கள்ள அரக்கன் கமலக் கண்ணனது உள்ளத்தில் உறையும் உயிர் போன்றவளை அந்தோ! இங்கேயா ஒளித்து வைத்தான் மூன்றுலகத்தையு முறைகெடச் செய்த பாவி தன் உயிரைப் போக்கிக் கொள்வதற்குச் செய்த பண்பு போலும் இது, நோக்குமிடத்து இராமன் பாம்பணை நீத்த பரமனே இவள் மலரின் நீங்கிய மகளே. மாசுண்டமணி போல தேசிழந்து தேம்புகின்றாள். இவளது கற்பும் காதலும் பழுதுபடவில்லை. அறத்திற்கும் அழிவுண்டோ! இராகவன் புயத்தையோ, இந் நங்கையின் மனத்தின் மாண்பையோ, ஜனகர் தம் குலத்தையோ, எதனைப் புகழ்வேன்? மூவரும் முறை தவறிலர், [illegible] நெறி பிழைத்திலர். அறத்திற்கும் அழிவில்லை. இனிச் செய்வதற்கு அரி[illegible] இக்[illegible] அரக்கியர் கையிலகப்பட்ட பொறுக்க ஒண்ணாத துன்பத்திற்கு [illegible] இவள் உயிர் தாங்கி இருப்பது அருமையினும் அருமையாகும். இவளைத் தருமம் தான் [illegible]தோ, இராவணன் செய்த இவ்வினை தான் காத்ததோ, அன்றி இவளது கற்புதான் காத்ததோ உரைப்பதற்கு அரிது" என்று எண்ணமிட்டு நின்றனன்.

---

Printed at Tirumalai-Tirupati Devasthanams Press, Tirupati—No. of Copies 4 0



[illegible]